01 page 9_01 page 9.qxd 08-05-2026 PM 10:25 Page 1

# అదిక ధరలకు ఎరువుల విక్రయాలు.. దుఖాణాలు సీజ్



**: 13లక్షల విలువ గల 83 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్**

**నంద్యాల మే 8,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని రైతులను మోసం చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అదిక దరకు ఎరువులు విక్రయిస్తుండముతో 5 దుఖాణాలను వ్యవసాయ అదికారులు సీజ్ చేశారు. శుక్రవారము నంద్యాల మండలంలోని ఎరువులు దుఖానాలను వ్యవసాయ అదికారి ప్రసాదరావు తనికీలు చేపట్టారు. ఇందులో 5దుఖాణల్లో నిర్ణియించిన ధరలకు కాకుండా అదిర దరలకు ఎరువులు విక్రయించదముగమనించిన ఎఓ వాటిని 15 రోజుల పాటు సీజ్ చేవారు. తనికీల్లో బాగంగా దుఖాణలల్లో స్టాకన రిజిష్టరు బిల్ బుక్కు రశీదులను దుఖాణంలోని నిలువలను పరివీలించడము జరిగింది.అలాగే యేరియా నిల్వలను రో.జువారీ అమ్మకాలను పరిశీలించడము జరిగింది. ఈ సందర్భముగా దుఖాణాల్లో సరైన దృపత్రాలు సమర్పించనందున సుమారు 13లఒల విలువ గత 83 మెట్రిక్ టన్నుల ఎరువులు తాత్కాలికంగా అమ్మకము నిలునుదల చేయడము జరిగింది.అదేవిదముగా వ్యవసాయ పంటలు లేఇ సమయంలో యూరియా ఎరువులు అదికముగా అమ్మిన 5దుఖాణాల లైసన్సులను 10నుంచి 15 రోజుల పాటు సస్పెండు చేయడము జరిగింద.


# కర్నూలు | నంద్యాల వార్త

9 మే 2026 శనివారం పేజీలు 4


## నిరుపేదల సొంతింటికళ..
# సాకారానికి కృషి..!

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, మే 8, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని నిరుపేదల సొంతింటి కళ సాకారానికి కృషిచేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న గ్రీవెన్స్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని కుద్బ వీధిలో సచివాలయం వద్ద ప్రజాసమస్యల పరిషాకర వేదిక నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వస్తున్న ప్రధాన విన్నపాలు సొంతిల్లు అన్నారు. నిరుపేదల సొంతిల్లు కట్టించడానికి మున్సిపల్ అధికారుల సమన్వయంతో ప్రభుత్వం చిత్తుశుద్ధితో కృషిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం టీడ్కో ఇళ్ళను గాలికోదిలేసి లబ్దిదారులు కట్టిన బిల్లులు కూడ వెనక్కి ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసింద న్నారు. మా ప్రభుత్వం వచ్చాక టీడ్కోలో ఇల్లు రాని వారికి వారు కట్టిన డబ్బును త్వరలోనే వెనక్కి ఇప్పించడంతో పాటు అర్హులైన పేదలందరికి కొత్త ఇళ్ళను ఏర్పాటుచేస్తామని హామి ఇచ్చారు.అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో ఆళ్లగడ్డ అభివృద్ధికి, ప్రజలకిచ్చిన హామిలన్నింటిని వందశాతం అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలన్నింటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యకు పరిష్కారం జరిగేవిధంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిశోర్, శానిటరీ ఇంచార్జీ బాలస్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఎంజాయ్‌మెంట్.. మాయ..!?

- కలుగొట్లలో భూములపై గందరగోళం
- డివిజినల్ సర్వేయర్ తప్పుడు రిపోర్టుల సంచలనం
- డబ్బులిస్తే రిపోర్ట్ రెడీ..?
- గ్రామ పంచాయతీకి వదిలిన భూమిలో వ్యక్తికి హక్కులు
- తప్పుడు రిపోర్టులతో ఆర్వోఆర్ కేసుల ఉత్తర్వులు రెడీ..?
- ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయములో ఉత్తర్వుల మాయ..!




ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో భూముల వ్యవహారం తీవ్ర వివాదానికి దారి తీస్తోంది. ముఖ్యంగా సర్వే నంబర్ 119ఏలో సుమారు 6.92 ఎకరాలు, అలాగే 197లో సుమారు 7.20 ఎకరాల భూములకు సంబంధించిన సబ్ కలెక్టర్ ఉత్తర్వులు ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో డివిజనల్ సర్వేయర్ పాత్రపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికులు మరియు భూయజమానుల వాదనల ప్రకారం, వాస్తవంగా భూమి లేకున్నా కొందరు వ్యక్తులు మిగులు భూములపై కన్నేసి ఆన్‌లైన్ అడంగల్, ఆర్వోఆర్ నమోదులు చేయించుకుని, తద్వారా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపిస్తున్నారు. అనంతరం భూమిలో ఎంజాయ్‌మెంట్‌లో లేని వ్యక్తులకు అనుకూలంగా ఫీల్డ్ నివేదికలు రూపొందించబడ్డాయని వారు అంటున్నారు. ఈ నివేదికల ఆధారంగానే సబ్ కలెక్టర్ స్థాయిలో నిర్ణయాలు వెలువడినట్లు గ్రామంలో చర్చ సాగుతోంది. *ఎమ్మిగనూరు ప్రభాతవార్త:*

• వివరాలు 2లో



## మహాయోగి లక్ష్మమ్మవ్వ రథోత్సవంలో పోలీసు బందోబస్తు

**– వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్**

**ఆదోనిటౌన్, మే 08, ప్రభాతవార్త;** నేడు (శనివారం) ఆదోని పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ 94వ వెండి రథోత్సవం జరగనున్న సందర్భంగా ఇన్‌చార్జి డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో పోలీసు బందబోస్తు నిర్వహిస్తున్నట్లు వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ డ్రోన్ కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, వీడియో కవరేజ్, రథోత్సవ మార్గంలో తాత్కాలిక కెమెరాలను ఏర్పాటు, మైకు ద్వారా భక్తులకు తగిన సూచనలు తెలియజేస్తామన్నారు. భక్తాదులు మొబైల్ ఫోన్‌లు, బంగారు ఆభరణాలు, మనీ పర్స్‌లను జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. భక్తులకు అందుబాటులో పోలీసులు ఉంటారని, పోలీసుల సేవలను వినియోగించుకోవాలన్నారు.

## మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం

**: మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**



**డోన్ మే 8 ప్రభాతవార్త :** మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా తీర్చి దిద్దుకునేబాధ్యత మనపై ఉందని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొని మెప్మా పార్టీలకు డస్ట్ బిన్లు ఎరువులు కెమికల్స్ మరియు ట్యాబ్ లు నిర్వహణ కోసం సిమ్ కార్డులను పంపిణీ చేశారు అదేవిధంగా పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు మెప్మా ఆర్పీలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో విశేష చేస్తున్నారని అభినందించారు ప్రతి ఇంటి నుంచి చెత్తను సక్రమంగా సేకరించడం తడి పొడి చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షణకు తోడ్పాటు అందించడంలో మనందరిదీ బాధ్యత అని తెలిపారు అదేవిధంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు కూడా తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్ పి లు మహిళలు పాల్గొన్నారు

# ఆటంకాలు లేకుండా డబుల్ రైల్వే లైన్ పనులు

**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, మే 8, ప్రభాతవార్తః** నగరంలోని ఆనంద్ థియోటర్ సమీపంలో డబుల్ రైల్వేట్రాక్ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శుక్రవారం ఆయన ఈద్గా వద్ద డబుల్ ట్రాక్ వద్ద చేపట్టాల్సిన చర్యలను పరిశీలించారు. పైప్‌లైన్, కల్వర్టులు, డ్రైనేజీ కాలువల తరలింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదేశించారు. రైల్వే అధికారులతో సమన్వయం చేసుకొని మున్సిపల్, ఆర్అండ్‌బి, జలవనరుల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలిసి పనులను చేపట్టాలని సూచించారు. ప్రత్యామ్నాయ రహదారి పనులను మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈకార్య క్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సూర్దిన్, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డిఈ కృష్ణలత, రైల్వే, ఆర్అండ్‌బి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మీరు.. పెళ్లిలకు వెళ్లుతున్నారా..? కాస్త సమచారం ఇవ్వండి



**నంద్యాలక్రైమ్, మే8, ప్రభాతవార్త :** మీరు..మీకుంటుంబముతో కలసి శుభ కార్యాలయాలకు వెళ్లుతున్నారా? కాస్త పోలీసులకుసమాచారము ఇవ్వాలని జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ కోరారు. శుక్రవారము అయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా వేసవి కాలంలో పగలు మరియు రాత్రి సమయాల్లో ఇళ్లలో దొంగతానలు చోరీ ఘనటలు జరిగే అవకాశము ఉన్నందున జిల్లా లోని ప్రజలు అప్రమత్తగా ఉండాలని యస్‌పి చెప్పారు. ఊరికి లేదా ప్రయాణనికి వెళ్లె ముందు తప్పనిసరిగా మీ పరదిలోని పోలీసుస్టేషన్ కు సమాచారమయు ఇవ్వండి ఇంటికి సెంట్రల్ లాక్ వాడండి నన్యమైన తాళాలు పెట్టాలని బయటగేటుకు లోపలి నుండి తాళం వేసి ఉంచాలని కోరారు.బంగారము వెండి నగలు వంటి విలువైన వస్తువుల నేఇంట్లో ఎక్కువగా ఉంచరాదని బ్యాంకు లాకలో ఉంచుకోవాలన్నారు. ఇంటిని వదలి వెళ్లే సందర్భములో పోరుగు వారికి సమాచారము ఇవ్వాలని ఇంటి తులుపులు కీటికీలు ఎప్పుడు సరిగా మూసి తాళాం వేయాలని కోరాడు. కొత్త లేదా అను మానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100,112 లేదా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారము ఇవ్వాలన్నారు. గేటెడ్ కమ్యునిటి మరియు కాలనీల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలు అమర్చుకోవాలని చెప్పారు. స్త్రీలు బయటకు వెళ్లెటప్పుడు వాకిట్లో ముగ్గులు వేసినప్పుడు లేదా ఉదయము సాయంత్రము వాకింగ్‌కి వెళ్లెటపుడు మెడలో అభరణాలు బంగారు కనిపించ దకుండా కవర్ చేసుకుంటే మంచిందని చెప్పారు.

## పారిశుద్ధ్యం లేకుండా..
# చర్యలు తీసుకోండి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశం**

**ఆదోనిటౌన్, మే 08, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదోని మున్సిపల్ ప్రత్యేకాధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆదోని పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. ఆదోని పట్టణంలో శనివారం జరగబోయే 94వ శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ రథోత్సవంలో పాల్గొనే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను, ఆలయ కమిటీ సభ్యులను ఆదేశించారు. అలాగే కమ్యూనిటీ టాయిలెట్స్, పబ్లిక్ టాయిలెట్స్‌ను సందర్శించి పరిశుభ్రత గురించి విచారించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఎమ్మిగనూరు రోడ్డులోని జీవీపీ పాయింట్‌లు, ఆర్య హోటల్, సాహెబ్ దర్గా, తిక్కస్వామి దర్గా, బస్టాండు, జీవీపీ పాయింట్లు వద్ద అపరిశుభ్రత వాతావరణం నుంచి చెత్త రహిత ప్రాంతంగా మార్చబడిన ప్రదేశాలను తనిఖీ చేశరు. మర్చంట్ క్లబ్ వర్షాకాలం సమీపిస్తు ందని, మర్చంట్ క్లబ్‌లో నీరు నిలిచిపోయి ఆ రోడ్డుకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నయీంఅహ్మద్‌ను ఆదేశించారు. ఈయన వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, వీఆర్వోలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణంలోని డంపు యార్డు నుండి ప్రజలను కాపాడండి

**– వైసిపి హాయాంలో పట్టణాభివృద్ధి కొరకు రూ.49 కోట్లు మంజూరు : డాక్టర్.ధారా సుదీర్**

**నందికొట్కూరు,మే 8,ప్రభాతవార్త:** మున్సిపాల్టి పరిధిలో ఏర్పాటు చేసిన డంపు యార్డు చెత్తచెదారం కాల్చడంతో ఆ పొగ వలన బ్రహ్మంగారి మఠం, కుమ్మరివీధి, కురువపేట, జంగాలపేట, పింజరిపేట కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు అనారోగ్యాలకు గురి అవుతున్నారని నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ డాక్టర్.దారా సుదీర్ ఆరోపించారు. వైయస్సార్సీపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం డా.దారా సుదీర్ మాట్లాడుతు డంపు యార్డు నాలుగు ఎకరాలు ఉన్న కేవలం 90 సెంట్లలో మాత్రము డంపు యార్డు ఏర్పాటు చేశారన్నారు. పట్టణంలో అనేక సమస్యలు తిష్టవేశాయని, 2019-24 వరకు వైసిపి హాయాంలో జరిగిన అభివృద్దే తప్ప కూటమి ప్రభుత్వం చేసింది ఏమిలేదన్నారు. మున్సిపల్ అభివృద్ధికి రూ.49 కోట్లు మంజూరు అయ్యాయని అందులో దాదాపు రూ.30 కోట్లు అవినీతి జరిగిందని, గత మున్సిపాల్టి పాలకులు మున్సిపాల్టీని ఆదాయవనరులుగా చేసుకొని దోచుకున్నారని, వైసిపి హాయాంలో అభివృద్ధి జరగలేదని టిడిపి నాయకులు ప్రచారం చేస్తున్నారని దీనిపై ఛాలెంజ్ చేస్తున్నామని గల్లి గల్లికి మేము వస్తామని మీరు రండి ప్రజల వద్దనే తేల్చుకుందామని ఆయన సవాల్ విసిరారు. కె.జి.రోడ్డు డివైడింగ్ పనులు టెండర్లు అయిపోయాయని




అయిన తమ వారికి టెండర్ రాలేదని కూటమి నాయకులు పనులు జరగకుండా చేస్తున్నారని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసిపి హాయంలో ఇండోర్ స్టేడియం, ముస్లీంలకు షాధిఖానా నిర్మించడం జరిగిందని, ఎమ్మెల్యే, ఎం.పి.వర్గాల విభేదాల వలన అది ప్రారంభోత్సవానికి నోచుకోవడంలేదని దీని వలన పేద ముస్లీంల వివాహాలకు జరుపుకునేందుకు ఇబ్బంది పడుతున్నారన్నారు. రెండు వారాలలోపు షాధిఖానా ప్రారంభం కాక పోతే వైసిపి సత్తాచాటుతామన్నారు. బైరెడ్డి సిద్దార్థరెడ్డి పట్టణంలో ప్రస్తుతం ఉన్న మున్సిపాల్టి ట్రాఫిక్ సంతమార్కెట్‌కు ఇబ్బంది కరంగా ఉండడంతో పగిద్యాల రోడ్డులో నూతన భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారని అయితే టిడిపి నాయకులు ధౌర్జన్యంగా నిలిపి వేశారని, వైసిపి అధికారంలోకి రాగానే అన్ని పనులు పూర్తి చేస్తామని అలాగే అవినీతికి పాల్పడిన వారి లెక్కలు తేలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు మన్సూర్‌బాష, వైసిపి నాయకులు జబ్బారుమియ్య, తులసిరెడ్డి, లడ్డు, కోకిల రమణారెడ్డి, యాట ఓబులేష, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ శివరామకృష్ణారెడ్డి, తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, చింతా విజ్జి తదితరులు పాల్గొన్నారు.

# పదే పదే చెప్పాలా..? పద్ధతి మార్చుకోరా..?

**– పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందిపై కమిషనర్ అసహనం**

**కర్నూలు మున్సిపల్, మే 8, ప్రభాతవార్తః** నగరంలో మెరుగైన పారిశద్ధ్యమే ధ్యేయంగా జారీచేసిన కీలక అదేశాల అమలులో ఎందుకింత నిర్లక్ష్యం..? పదే పదే చెప్పాలా..? తాను వచ్చి రెండు నెలలు అవుతున్నా ఇంకా పద్ధతి మార్చుకోరా..? అంటు నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన వై జంక్షన్‌లోని 16వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. బళ్లారి చౌరస్తా, సీతరాంనగర్, ఆశోక్‌నగర్, రోజ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఉదయం 5.30గంటల కల్లా విధుల్లో ఉండాలని అదేశాలున్నప్పటికి సిబ్బంది మస్టర్ వద్దకే రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పుష్‌కార్డు వెంట తీసుకుని రహదారి ఇరువైపులా స్వచ్ఛత పనులు పూర్తిచేసిన అనంతరం వ్యర్థాలను పూర్తిగా తొలగించాలని అదేశించినప్పటికి అమలు చేయకపోవడంపై పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు శాలి బాష, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



## బావిలోపడి యువకుడు మృతి

**మహానంది, మే 8, ప్రభాతవార్తః** మహానంది మండల పరిధిలోని గోపవరం గ్రామంలో రాజు (16) అనే యువకుడు బావిలోపడి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన మహాలక్ష్మి కుమారుడు ఐ టి ఐ చదువుతున్నట్లు తెలిసింది. రాత్రి వివాహ వేడుకల్లో పాల్గొన్న యువకుడు తెల్లారేసరికి బావిలో శవమై కనిపించాడు. సమాచారం అందుకున్న మహానంది పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ఎంజాయ్‌మెంట్.. మాయ..!?

(మొదటి పేజీ తరువాయి ) :

**ఎమ్మిగనూరు మే 8, ప్రభాతవార్త:** ఒక వ్యక్తి తనకు వాస్తవంగా సాగు లేకపోయినా ఆన్‌లైన్ ఆర్వోఆర్, అడంగల్ నమోదు చేయించుకుని, ఆ భూమిని విక్రయించినట్లు సమాచారం. భూమిని కొనుగోలు చేసిన వ్యక్తి వాస్తవ పరిస్థితులు తెలుసుకున్న తర్వాత ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్వోఆర్ కేసు నం.2326/2025 దాఖలు చేశాడు. ఈ కేసును విచారించిన శేషఫణి తహశీల్దార్ అందుబాటులో ఉన్న పత్రాలు మరియు ఫీల్డ్ స్థితిని పరిశీలించి లేని భూములను కొన్నారని అర్జీదారునికి వ్యతిరేకంగా నిర్ణయం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కేసు ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లింది. సబ్ కలెక్టర్ భూమి వాస్తవ స్థితిని నిర్ధారించేందుకు డివిజినల్ సర్వేయర్‌ను ఫీల్డ్ తనిఖీకి ఆదేశించారు. అయితే ఈ తనిఖీ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని భూయజమానులు ఆరోపిస్తున్నారు. భూమిలో వాస్తవంగా సాగు చేస్తున్న రైతులను పిలవకుండా, పరిమిత వర్గానికి చెందిన వారి ఆధారంగా నివేదిక సిద్ధం చేసినట్లు పేర్కొంటున్నారు. దీనివల్ల వాస్తవ పరిస్థితులు ప్రతిబింబించకుండా, ఎంజాయ్‌మెంట్‌లో లేని వ్యక్తిని ఉన్నట్లు చూపిస్తూ నివేదిక ఇచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ నివేదిక ఆధారంగానే ఆర్వోఆర్ అప్పీల్ కేసు నం.1150/2025లో ఉత్తర్వులు వెలువడినట్లు చెబుతున్నారు. ఈ ఉత్తర్వులు కూడా దాదాపు సంవత్సరం పాటు పెండింగ్‌లో ఉంచి, సబ్ కలెక్టర్ బదిలీకి ముందు రోజు ఇవ్వడం అనుమానాలకు తావిస్తోంది. ఇదే సమయంలో కలుగొట్ల గ్రామంలోని సర్వే నంబర్ 197లో కూడా మరో వివాదం వెలుగులోకి వచ్చింది. సుమారు 16 సంవత్సరాల క్రితం ఎంజీ వారు ఏర్పాటు చేసిన లేఅవుట్ వెంచర్‌లో భాగంగా గ్రామపంచాయతీ కోసం 10 శాతం భూమిని విడిచిపెట్టినట్లు సమాచారం. ఆ భూమి ప్రజా అవసరాల కోసం కేటాయించబడినదిగా భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆ పంచాయతీ భూమిలో కూడా వ్యక్తిగత ఎంజాయ్‌మెంట్ ఉన్నట్లు చూపిస్తూ నివేదికలు ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీగా ముడుపులు తీసుకుని ఈ విధంగా నివేదికలు రూపొందించారనే అనుమానాలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. ఈ నివేదికల ఆధారంగా ఆర్వోఆర్ కేసు నం.1149/2025లో సబ్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఒకే గ్రామంలో రెండు వేర్వేరు సర్వే నంబర్లలో ఇలాంటి ఆరోపణలు రావడంతో డివిజినల్ సర్వేయర్ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. భూముల విషయంలో పారదర్శకత లోపించిందని, నిజమైన సాగుదారులకు అన్యాయం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి సాగు చేస్తున్న మాకు హక్కులు రావడం లేదు. కాగితాలపై పేర్లు మార్చి భూములు ఇతరుల పేర్లకు మారుతున్నాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీకి వదిలిన భూములపైనా వివాదాలు రావడం గ్రామంలో ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా డివిజినల్ సర్వేయర్ నివేదికలపై దర్యాప్తు జరిపి, అవసరమైతే రీసర్వే నిర్వహించాలని కోరుతున్నారు. కలుగొట్లలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలు భూ పరిపాలనలో పారదర్శకతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఆర్వోఆర్ కేసుల్లో వాస్తవ పరిస్థితులు పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజమైన హక్కుదారులకు న్యాయం జరగాలంటే అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు భావిస్తున్నారు.

**వివరణ..!** ఈ విషయంపై డివిజినల్ సర్వేయర్ శ్రీనివాస రాజు స్పందిస్తూ సర్వే నంబర్ 197లో ఎంజాయ్‌మెంట్ రిపోర్ట్ ఇచ్చిన విషయం నిజమేనని, అయితే అది అప్పటి సబ్ కలెక్టర్ మోర్య ఆదేశాల మేరకే ఇచ్చినదని తెలిపారు. అలాగే సర్వే నంబర్ 119/ఏలో తాను ఎంజాయ్‌మెంట్ రిపోర్ట్ ఇవ్వలేదని స్పష్టం చేసారు.

## జాతీయ జట్టుకు ఎంపికైన సఖిబ్ హుస్సేన్



**కర్నూల్ స్పోర్ట్స్, మే 8, ప్రభాతవార్త :** స్థానిక మే ఒకటో తేదీ నుండి 4వ తేదీ వరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలబాలికల పోటీలలో పాల్గొన్న కర్నూలు జిల్లా క్రీడాకారులు ఒకరు సఖిబ్ హుస్సేన్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి జట్టులో స్థానం సంపాదించుకున్నారు అని బాస్కెట్బాల్ రాష్ట్రస్థాయి కార్యదర్శి తెలిపారు జాతీయస్థాయి జట్టుకు ఎంపికైన క్రీడాకారులను టిడిపి యువ నాయకులు గౌతమ్ రెడ్డి అభినందించారు ఈనెల 22 నుండి 28 దాకా పాండిచ్చేరిలో జరిగే 76వ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు అని దాదాభాష తెలిపారు. కర్నూలు జిల్లా బాస్కెట్బాల్ బాల్ సంఘం దాదాభాష మురళి ముస్తఫీద్ శిరీష సురేంద్ర తదితరులు హర్ష వ్యక్తం చేశారు.

## సబ్ డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా వై. నాగశేషు నియామకం



**నంద్యాల సిటీ, మే 08, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా, నంద్యాల సబ్ డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ప్రముఖ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరివెళ్ల మండలం గంగవరం గ్రామంనకు చెందిన వై.నాగ శేషు శుక్రవారం నియమితు లయ్యారు. నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఓ) మరియు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ సి. విశ్వనాథ్ గారి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వై.నాగశేషు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ డివిజన్ పరిధిలోని పౌర హక్కుల పరిరక్షణకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఉల్లంఘించకుండా క్రమశిక్షణతో అమలు చేయుటకై అధికారుల సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలందిస్తున్న వై నాగశేషు కమిటీ సభ్యునిగా ఎంపిక కావడం పట్ల పలు ప్రజాసంఘాలు బీసీ విద్యార్థి సంఘాలు, వివిధ దళిత సంఘాలు మిత్రులు , ఆత్మీయులు మరియు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒత్తిడిని జయించాలంటే యోగా తప్పనిసరి





**కర్నూల్ స్పోర్ట్స్, మే 8, ప్రభాతవార్త :** చదువు,పోటీ పరీక్షలతో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతిరోజూ యోగా సాధన చేయడం తప్పనిసరి అని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) భూపతిరావు,సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్ లు అన్నారు. శుక్రవారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో శాప్,కేఎంసి ల సంయుక్తంగా నిర్వహిస్తున్న వేసవి యోగా క్రీడా శిబిరాన్ని వారు రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డితో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా డీఎస్‌డీవో భూపతిరావు మాట్లాడుతూ "నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులపై చదువుల ఒత్తిడి అధికంగా ఉంది.దీని నుంచి బయటపడాలంటే యోగా, ప్రాణాయామం, ధ్యానం లాంటివి చాలా అవసరం అన్నారు.శారీరక,మానసిక ఆరోగ్యానికి యోగా దోహదపడుతుంది అనంరు.ప్రతి విద్యార్థి ఉదయం కనీసం 40 నిమిషాలు యోగాకు కేటాయించాలి" అని సూచించారు.సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని యోగా లాంటి మంచి అలవాట్లు నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడలు, యోగాకు పెద్దపీట వేస్తోందని,జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యోగాతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని చెప్పారు.ఈ శిబిరంలో ఆసనాలు,సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, అడ్వాన్స్ యోగ సాధన పై ప్రత్యేకంగా ప్రణాళికలను సిద్ధం చేసి ఆ విధంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ అనంతరం జిల్లా డ్రాగన్ బోట్ సంఘం అధ్యక్షుడు సాయి కృష్ణ,కోచ్‌లు అవినాష్ శెట్టి, విజయ్ కుమార్,ముని స్వామి లు కలిసి శిబిరంలో పాల్గొంటున్న క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు.క్రీడాకారులకు శారీరక దారుఢ్యం కోసం పోషకాలతో కూడిన ఆహారం అవసరమని, అందుకే అరటిపండ్లు, గుడ్లు,పాలు పంపిణీ చేసినట్లు సాయి కృష్ణ తెలిపారు. అంతకుముందు పదవ తరగతి ఫలితాల్లో 589 మార్కులు సాధించిన జాతీయ యోగా క్రీడాకారిని మనస్విని ఘనంగా సత్కరించారు. నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు చిన్న సుంకన్న, క్రీడాకారులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని,విద్యార్థులకు,నిరుద్యోగులకు మంచి అవకాశం

**కర్నూలు సిటీ, మే 8, ప్రభాతవార్త :** పినాక ప్రజా సాధికార ట్రస్టు మరియు శ్రీ బి.యాదగిరి, మరియు కర్నూలు అమీలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ చాపే వారి ఆధ్వర్యంలో సీనియర్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ నరసరాం గారి సహకారంతో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి నిర్వహణలో స్పోకెన్ ఇంగ్లీష్,పర్సనాలిటీ డెవలప్మెంట్,లైఫ్ స్కిల్స్,బ్యాంకింగ్,సివిల్స్, గ్రూప్స్ గైడెన్స్ కోర్స్ 21రోజుల ఉచిత శిక్షణ తరగతులు. కోర్స్ వ్యవధి తేది:11.05.2026నుండి 31.05.2026వరకు. సౌకర్యాలు, ఉచిత స్టడీ మెటీరియల్,మధ్యాహ్న భోజనం,దూరప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినిలకు ఉచిత హాస్టల్ వసతి. **వేదిక:** శ్రీలక్ష్మి హైస్కూల్,ఎన్.ఆర్ పేట,కర్నూలు. రాయలసీమ రవికుమార్, కోర్స్ డైరెక్టర్,పినాక కర్నూలు సెంటర్,రాష్ట్ర అధ్యక్షులు, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి. పేర్లు నమోదు సెల్:9177764147, 9640969891. విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు ఉపయోగపడే ఈ విషయాన్ని దయచేసి అందరికి షేర్ చేయగలరు.

## ప్రభుత్వ బడుల్లో చేరండి.. బడి పిలుస్తోంది..!



**కౌతాళం, మే 8, ప్రభాతవార్త:** కౌతాళం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు, డ్రాపౌట్‌లను తగ్గించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి పిలుస్తోంది కార్యక్రమం కౌతాళంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం సీనియర్ నాయకులు చెన్న బసప్ప, ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకరాజు, డీఈఓ సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా 6 నుంచి 14 ఏళ్ల పిల్లలను, ముఖ్యంగా అంగన్‌వాడీల నుంచి ఐదేళ్లు నిండిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నారు. టీచర్లు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన పథకం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రామాంజనేయులు, శోభ రాణి, గౌతమ్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పినాక ఉచిత శిక్షణ తరగతులు..

: కరపత్రాల ఆవిష్కరణలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ, డిప్యూటీ తహసీల్దార్..



**ఎమ్మిగనూరు టౌన్, మే 8, ప్రభాతవార్త:** విద్యార్థులు, యువత పినాక ప్రజా సాధికార ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మిగనూరు టౌన్ సీఐ కంబగిరి రాముడు, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్రగౌడు కోరారు. విశాఖపట్నం ఇన్కమ్ టాక్స్ కమిషనర్ బి. యాదగిరి, అమీలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మీ హైస్కూల్‌లో ఈ నెల 11వ తేదీ నుంచి స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, బ్యాంకింగ్, గ్రూప్స్, సివిల్స్ గైడెన్స్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరులోని సీఐ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో పినాక ఉచిత శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జీ. నల్లారెడ్డి, మదాసిమదారి కురువ సంఘం రాష్ట్ర నాయకులు మల్లప్ప అధ్యక్షత వహించారు.గత 13 సంవత్సరాలుగా రాయలసీమ జిల్లాల్లో పినాక ప్రజా సాధికార ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కర్నూలు నగరంలోని ఎన్‌ఆర్‌పేట మున్సిపల్ ఆఫీస్ సమీపంలోని శ్రీలక్ష్మీ హైస్కూల్‌లో కోర్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచిత కోర్స్ మెటీరియల్, మధ్యాహ్న భోజనం, అమ్మాయిలకు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

## కిషోరి బాలికలకు జీవన నైపుణ్యాలు, ఆరోగ్య అవగాహనపై ప్రత్యేక శిక్షణ



**బనగానపల్లె, మే 8, ప్రభాతవార్త :** కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ బాలికలకు ప్రత్యేక శిక్షణ మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించడం, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్య పరిరక్షణపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి ఓ ఆర్ డబ్ల్యు సునందకుమారి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో బాలికలు విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా సమాన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వయస్సు నుంచే సరైన జీవన విధానాన్ని అలవర్చుకుంటే భవిష్యత్తులో అనేక సమస్యలను ఎదుర్కొనే శక్తి పెరుగుతుందని తెలిపారు. వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, మానసిక దృఢత్వం, స్వీయ రక్షణ వంటి అంశాలు ప్రతి బాలిక జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. కార్యక్రమంలో భాగంగా రక్తహీనత (అనీమియా)పై ప్రత్యేక అవగాహన కల్పించారు. రక్తహీనత వల్ల బలహీనత, అలసట, చదువులో ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. ఈ సమస్యలను నివారించేందుకు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు, పండ్లు వంటి ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రాముఖ్యతను కూడా విద్యార్థినులకు వివరించారు. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో వచ్చే కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఆరోగ్యంపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అధికారులు సూచించారు. పిల్లల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, జీవన నైపుణ్యాలు అభివృద్ధి చేయడం, బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం బాలికలకు ఆరోగ్య సూచనలు అందించి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందవరం సూపర్వైజర్ పద్మావతి, సచివాలయం ఏఎన్ఎం 104 ఆరోగ్య సేవలకు చెందిన ఎం.ఎల్.హెచ్.పి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ 34,000 విరాళం..



**బనగానపల్లె, మే 8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థాన అభివృద్ధి కోసం నంద్యాల జిల్లా మూలసాగరం గ్రామానికి చెందిన మేడం సౌరెడ్డి వారి ధర్మపత్ని లక్ష్మి విద్యావతి, కుమారుడు మేడం చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి రూ 34,000 లు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి మరియు ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తున్న దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విరాళం అందజేసిన అనంతరం దాత కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి పల్లకి సేవ ఘనంగా నిర్వహణ



**బనగానపల్లె, మే 8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారిని పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ప్రతిష్ఠించి ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పూజారులు, గ్రామస్తులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## కిశోర బాలురకు రక్తహీనతపై అవగాహన

– ప్రతిజ్ఞ చేయించిన సీడీపీఓ



**మంత్రాలయం, మే 08, ప్రభాతవార్త;** స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం కిశోరి వికాసం కార్యక్రమం కింద కిశోర బాలురకు రక్తహీనతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి రాజేశ్వరి, సూపర్‌వైజర్ సుమిత్ర మాట్లాడుతూ కిశోర బాలురలో ఐరన్ లోపం వల్ల రక్తహీనత వస్తుందని, దీనివల్ల అలసట, నీరసం, చదువుపై శ్రద్ధ తగ్గడం, ఎదుగుదల లోపించడం వంటి సమస్యలు వస్తాయన్నారు. రక్తహీనత నివారణకు మాంసం, గుడ్లు, చేపలు, ఆకుకూరలు, బెల్లం, ఖర్జూరం, బీట్‌రూట్ వంటి ఇనుము అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. నిమ్మ, ఉసిరి వంటి విటమిన్–సీ ఉన్న పదార్థాలు తీసుకుంటే ఇనుము శరీరానికి బాగా పడుతుందని చెప్పారు. అనంతరం రక్తహీనతను జయించేందుకు పోషకాహారం తీసుకుంటామని, ఆరోగ్యంగా ఉంటామని కిశోర బాలురతో సీడీపీఓ రాజేశ్వరి ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు భీమేశ్వరి, శ్వేత, కళ్యాణి, నరసమ్మ, ద్రాక్షాయని పాల్గొన్నారు.

## అక్రమాలు అబద్దాలు చెప్పడంలో టీడీపీ నాయకులకు వెన్నెతో పెట్టి విద్య



**గోనెగండ్ల, మే 8, ప్రభాతవార్త :** అక్రమాలు చేయడం అపద్దాలు చెప్పడంలో గోనెగండ్ల టీడీపీ నాయకులకు వెనె న్నతో పెట్టిన విద్య అని మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మాన్సూర్, మాజీ సిగింల్ వైస్ ప్రెసిండెట్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు తోలు రాముడు, మహేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ గంజల్లయ్య, అన్నారు. శుక్రవారం సాయంత్రం వైసీపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోనెగండ్ల టీడీపీ నాయకులలో చాల మంది ఇప్పటి వరకు వార్డు నెంబరుగా కూడా పోటీ చేసి గెలిచిన దాఖాలాలు లేవు వారు కూడా వైసీపీ తాలుకా ఇన్‌చార్జి రాజీవ్‌రెడ్డిని విమర్శించడం దారుణం అన్నారు. స్థాయిని బట్టి విమర్శించాలి అన్నారు. టీడీపీ నాయకులు గంజహళ్లి చెరువులో 1500 క్యూబిక్ మీటర్లకు చెలానా కట్టి 40,000 క్యూబిక్ మీటర్ల పైగానే తవ్వకాలు జరిపారాని ఇది నిరుపించేందుకు మేము సిద్దంగా ఉన్నాము. టీడీపీ నాయకులు మీరు ఉన్నారా అన్ని వారు ప్రశ్నించారు. మండలంలో గాజులదిన్నె ప్రాజెక్టులో ఎర్రమట్టి దందా, గంజహళ్లి, పుట్టపాశం, వేముగోడులో ఇసుకవ్యాపారం, నల్లమట్టి చోరి వ్యాపారం ఎవరు చేస్తున్నారో, ప్రజలు గమనిస్తున్నారని వచ్చే స్థానిక ఎన్నికలలో టీడీపీకి ప్రజలు తగిన బుద్ది చెప్పెందుకు సిద్దంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు అమోఘం



**డోన్, మే 8, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు అమోఘమని డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష అన్నారు శుక్రవారం రెడ్ క్రాస్ దినోత్సవ సందర్భంగా డోన్ మండల రెడ్ క్రాస్ చైర్మన్ కే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీఐ కార్యాలయంలో రెడ్ క్రాస్ ఫౌండర్ హంద్రెడ్ డొనేట్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో సేవలు అందించడంలో ఏకైక సంస్థ రెడ్ క్రాస్ సంస్థని కొనియాడారు అదే విధంగా రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్నటువంటి రక్తదాన శిబిరాలు అయితే నేమి ఉచిత వైద్య శిబిరాలు అయితేనేమి విపత్తుల జరిగినప్పుడు ముందుండి నడుపుతున్న ఏకైక సంస్థ అని పేర్కొన్నారు ఫౌండర్ అయినటువంటి హెన్రీ డొనేట్ గారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్సై శరత్ కుమార్ రెడ్డి ఏఎస్ఐ వెంకట్ నారాయణ రెడ్ క్రాస్ కమిటీ మెంబర్ జేఏసీ కో కన్వీనర్ యు బాల మద్దయ్య పాల్గొన్నారు.

## యువతలో ఆత్మవిశ్వాసం పెరగాలి



**డోన్, మే 8, ప్రభాతవార్త :** యువతలో ఆత్మ విశ్వాసం పెరగాలని జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూర్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె వేణు గోపాల్ మరియు ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి అన్నార శుక్రవారం ప్రభుత్వ ఐటిఐ కళాశాల యందు ప్రభుత్వ ఆదేశముల మేరకు యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సానుకూల దృక్పథం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి జ్యోతిర్మయి విద్యార్థులకు లక్ష్య సాధన, సమయపాలన, వ్యక్తిత్వ వికాసం, కెరీర్ ప్రణాళిక వంటి అంశాలపై ప్రేరణాత్మకంగా అవగాహన కల్పించారు. యువత తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యత, వృత్తి పరమైన అవకాశాలు మరియు ఆధునిక పోటీ ప్రపంచంలో విజయానికి అవసరమైన అంశాలపై విలువైన సందేశాలు అందించారు.యువత సాధికారత, నైపుణ్యాభివృద్ధి మరియు సుశాసన లక్ష్యాల సాధనలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సిబ్బంది కళానిధీష్, మోలాలి ఐటీఐ అధ్యాపకులు, బద్దెల శ్రీధర్ ఏ.టి.ఓ, బద్దెల ప్రసాద్ , డి.టి.ఓ, జగన్మోహన్ రెడ్డి మరియు బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం జరిగితే ఎలా రక్షించుకోవాలి..?

: వాటిపైన అవగాహన ఫైర్ ఆఫీసర్ రంగస్వామి గౌడ్..



**డోన్, మే 8, ప్రభాతవార్త :** ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని ఎలా ఎదుర్కొనాలి ఎలా రక్షించుకోవాలి వాటి పైన శుక్రవారం డోన్ అగ్నిమాపక అధికారి రంగస్వామి గౌడ్ పలు సూచనలు అందజేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ కి ఎదురుగా ఉన్నటువంటి ప్రజా వైద్యశాలలో డాక్టర్లకు అక్కడ పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ లకు నర్స్ లకు అవగాహన కల్పించారు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వై అంతస్తులో ఉన్న క్షతగాత్రులను సురక్షితంగా కిందికి ఎలా తరలించాలి రిస్క్ పద్ధతుల ద్వారా ఎలా రక్షించుకోవాలి అనే వాటిపై డెమో ద్వారా వివరించారు అత్యవసర పరిస్థితులలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి వాటిపైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యశాల మేనేజర్ బెస్త మల్లికార్జున అగ్నిమాపక సిబ్బంది ప్రభాకర్ రంగస్వామి రాజశేఖర్ చంద్రమోహన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు స్వీయ అవగాహన పై శిక్షణ



**వెల్దుర్తి, మే 8, ప్రభాతవార్త :** కిశోర బాలికలకు స్వీయ అవగాహనపై వెల్దుర్తి కృష్ణగిరి మండలాల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వెల్దుర్తి ప్రాజెక్టు సిడిపిఓ లూక్ ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిడిపిఓ లూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మే1 నుంచి జూన్ 9వ తేదీ వరకు కిషోర్ బాలికల కు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా క్రిష్ణగిరి సెక్టార్ అముకతాడు గ్రామం. అంగనవాడి సెంటర్లో, వెల్దుర్తి సెక్టార్ వెల్దుర్తి పట్టణంలో స్థానిక ఎంపీపీ మెయిన్ స్కూల్ ,వెల్దుర్తి నందు కిశోర వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజులో భాగంగా స్వీయ అవగాహనా తనను తాను తెలుసుకోవడం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో కిశోర బాలికలు మరియు బాలలకు జీవన నైపుణ్యాలు మరియు విద్య యొక్క ప్రధాన్యాతను అసలు జీవన నైపుణ్యాలు ఎందుకు అవసరం తమను తాము తెలుసుకోవడం వలన ఆరోగ్యాంగా మరియు సురక్షితంగా ఉంచు కునేందుకు.ఇతరులతో మంచిగా మెలగడానికి,మంచి నిర్ణయాలు తీసుకునేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ లూక్, డీసీపీయు దీప్తి రాణి, సూపర్వైజర్స్ పద్మావతమ్మ, సునీతమ్మ, సరస్వతి, వెల్దుర్తి, అమకతాడు గ్రామాల అంగన్వాడిటీచర్స్,కిశోర వికాస బాలికలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించండి

**వెల్దుర్తి, మే 8, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలం లో ఈ నెల 9న 5 సబ్ స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఇందుకు సహకరించాలని ఇన్చార్జ్ విద్యుత్ ఏఈ. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వెల్దుర్తి మండల విద్యుత్ వినియోగదారులకు ముఖ్య సమాచారం రేపు అనగా రెండవ శనివారం విద్యుత్ లైన్ల మరియు సబ్స్టేషన్ నిర్వహణలో భాగంగా వెల్దుర్తి, గోవర్ధనగిరి,రామాళ్లకోట, కలుగొట్ల మరియు చెర్లకోత్తూరు సబ్ స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు ఉదయం 9.00గంటల నుంచి మధ్యాహ్నం 2.00గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునన్నారు. అదేవిధంగా ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు త్రీఫేస్ వ్యవసాయ విద్యుత్తు వేళలు ఈ విధంగా ఉండునన్నారు.అన్ని ఫీడర్లు ఉదయం 4.00 నుంచి 9.00 మరియు14.00 నుంచి 18.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

## అజ్ఞాత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

– మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు

**మంత్రాలయం, మే 08, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అజ్ఞాత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని తుంగభద్ర గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో రైల్వే స్టేషన్ ఉండడంతో రైళ్లలో వివిధ రాష్ట్రాల నుంచి భక్తుల రూపంలో అజ్ఞాత వ్యక్తులు ఎక్కువగా వస్తుంటారన్నారు. ఎవరిపైన అయినా అనుమానంగా ఉంటే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. గ్రామాల్లోని ప్రజలు కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది రఘు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గన్నారు.



# అరోగ్య మేలా..అనీయమాపై అవగాహన సదస్సు



**నందికొట్కూరు, మే 8, ప్రభాతవార్త:** కిశోరి వికాసం సమ్మర్ సెషన్..3 కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య మేలా.. అనీమియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం స్తానిక అల్వాల వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిని మాట్లాడుతు ఐరన్ డెఫిషియన్సీ అనీమీయా అంటే ఏమిటనీ, ఐరన్ లోపం వలన కలిగే అనీమియా కారనాలు. రక్తహీనత గురించి వివరించారు. వేగంగా పెరిగే కౌమారదశలో ఉన్న వారికి ఐరన్ లోపంతో కలిగే అనీమియా అతి సాధారణం. శరీరంలో ఆక్సిజన్ సరఫరాకు అవసరమైనా హిమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేయడానికి శరీరంలో తగినంత ఐరన్ లేనప్పుడు అనీమియా సంభవిస్తుందన్నారు. రక్తహీనత లక్షణాలు అలసట, బలహీనత, పాలిపోయిన చర్మం, మైకం మొదలైన కొని తేలికపాటి లక్షణాలు త్వరగా గుర్తించలేమని కాబట్టి రక్త పరీక్షల ద్వారా రక్తహీనతను ముందస్తుగా గుర్తించడం చాల ముఖ్యం అని ఆమె వివరించారు. కావున బాలికలు ఐరన్ అధికంగా ఉండే ఆహారాలు, పరిశుభ్రత పాటించడం, నులిపురుగుల నివారణకు మందులు తీసుకోవడం ద్వారా రక్తహీనతను తగ్గించ వచ్చునని, అలాగే శిక్షణ అనంతరం కిశోరి బాలికలు తీసుకోవలసిన వాటి గురించి జిల్లా అధికారికి చిన్నారులకు వివరించారు. అనంతరం ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్ ఆశీర్వాదమ్మ, అంగన్వాడీ కార్య కర్తలు, ఆశా వర్కర్లు చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

**కర్నూలు మున్సిపల్, మే 8, ప్రభాతవార్తః** ఎపీఎస్పీడిసిఎల్ వారు దేవనగర్ నందు ఎలక్ట్రికల్ కేబుల్ పనులు చేస్తున్న సమయంలో మున్సిపాలిటి పైపులైన్ డ్యామేజి అయిన కారణంగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వీటి మరమ్మత్తులు చేయుచున్నందున నేడు నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీ, మహాలక్ష్మి కాలనీ, డాక్టర్స్ కాలనీ, పార్ధసారధినగర్, ఉమా నగర్, భార్గవ్‌హోమ్స్, ఎఫ్‌సిఐ కాలనీ-2, లేపాక్షినగర్, శామల నగర్, సోమప్పకాలనీ, కర్నూలు నియోజకవర్గ పరిధిలో సీ క్యాంపు, ఆరోర నగర్, సాయిబాబా టెంపుల్ లైన్, 108 లైన్, జోహరాపురం నందు, కురువ వీధి, మారెమ్మ గుడి, మారుతి హోమ్స్, వాసవి గార్డెన్, జోహరాపురం మెయిన్ రోడ్డు, లక్ష్మిగార్డెన్స్, బుధవారపేట నందు హాబి, ముబారక్ నగర్, కమ్మ స్ట్రీట్, జువాడి వీధి మొదలగు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని నగర ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు.

## 'పది టాపర్'కు ప్రశాంసించిన డీఈవో..




**కోసిగి, మే 8, ప్రభాతవార్త :** ఇటీవల విడుదలైన పదవ తరగతి (ఎస్ఎస్‌సి-26) ఫలితాల్లో కోసిగి మండల బాలికల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.. పరిమిత వసతుల మధ్య కూడా పట్టుదలతో చదివి, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించి మండల కీర్తిని చాటారు. దీంతో 500 మార్కులు వచ్చిన బాలికలను శుక్రవారం జిల్లా విద్యాధికారి సుధాకర్, ఎస్ఎస్ఏ ఎపీసీ లోక్‌నాథ్, ఎంఎవో ధన్‌రాజ్, మండల విద్యాధికారులు ప్రశాంసించారు. ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణతోనే విద్యార్థులు కఠిన శ్రమించి ఈ ఫలితాలను సాధించారని ప్రశాంసించారు. పాఠశాల హెచ్ఎం పరిమళదేవి, పీడి ఖలీల్ అహ్మద్, రమణకుమార్, పాల్గొనా న్నరు.

## రోడ్డుపై మురికినీరు ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు



**నంద్యాల హాస్పటల్, మే 8, ప్రభాతవార్త:** పట్టణంలోని 37వ వార్డు నందమూరి నగర్‌లో డ్రైజేనీలు నిండి రోడ్డుపై ప్రవహించడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడిచివెళ్లే వారి దారుణంగా ఉందని వాపోతున్నారు. పై ప్రాంతంలో డ్రైనేజీ సగం వరకు వేసి నిలుపుదల చేయడంతో ఆ నీరంత రోడ్డుపై చేరడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని దీంతో రోగాలబారిన పడుతున్నామని కాలనీవాసులు తెలిపారు. శుక్రవారం సిపిఐ నాయకులు కాలనీలో పర్యటించి రహదారిపై మురికి నీరును చూచి సచివాలయ ఉద్యోగులు, మున్సీపాల్టీ సిబ్బంది ఏమి చేస్తున్నారని, ఇలా ఉంటే రోగాలు రావా అని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం స్వచ్చాంధ్ర...స్వర్ణాంధ్ర అంటూ ప్రకటనలకే సరిపోయిందని కాలనీలలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోవడంలేదని సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్.హుస్సేన్, సలాంఖాన్, ఇస్మాయిల్ ఆరోపించారు. వెంటనే కాలనీలోని సమస్యను పరిష్కారించక పోతే సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని వారు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అవకతవకలపై బిజెపి ఆగ్రహం

**పత్తికొండ, మే 8, ప్రభాతవార్త:** పత్తికొండ మండలంలో అంగన్వాడీ కేంద్రాలలో జరగుతున్న అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌కు బిజెపి మండల అధ్యక్షుడు కరణం వీరేష్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారని, బాలింతలకు, గర్భవతులకు అందించే పౌష్టకికాహారం, బాలామృతం, బాల సంజీవిని కిట్లు ఇవ్వడంలో చేతివాటం చూపుతున్నారని, పర్యవేక్షణాధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కావున ఇప్పటికైన స్పందించి అంగన్వాడీ కేంద్రాల తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## 44వ రోజులకు చేరుకున్న 98 జీవో భాధితుల రిలే దీక్షలు




**నందికొట్కూరు, మే 8, ప్రభాతవార్త:** 98 జీవో ప్రకారం తమకు న్యాయంగా ఇవ్వాల్సి న ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కోరుతు 98 జీవో భాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 44వ రోజుకు చేరుకుంది. శుక్రవారం స్తానిక ఎన్జీవో భవనం వద్ద చేపట్టిన రిలే దీక్షలో నాయకులు మాట్లాడుతు నీటి ముంపుకు గురై 40 సంవత్సరాలు అయిన ఇంత వరకు మాకు న్యాయం జరగలేదని, యువగళంలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మరిచి పోయారని, 20లక్షల ఉద్యోగాల రూపకల్పనలో నీటి ముంపు భాధితుల ఊసేలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారం చేపట్టగానే నీటి ముంపు భాధితుల సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని అయితే రెండేళ్ళ గడుస్తున్న మాగోడు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైన పాలకులు స్పంధించి వెంటనే న్యాయం చేయాలని లేని పక్షంలో జరిగబేయే పరిణామాలకు ప్రభుత్వమే భాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రునగర్ జయన్న, సుబ్బయ్య, పఠాన్ సాహెబ్, మురళీ, నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి బృందానికి తప్పిన ప్రమాదం



**మహానంది, మే 8, ప్రభాతవార్తః** మహానంది సమీపంలో పెళ్లి బృందానికి పెను ప్రమాదం తప్పింది. ప్రకాశం జిల్లా నుండి మహానందికి పెళ్లి కూతురుతో వస్తున్న కారు గాజులపల్లె టోల్‌గేట్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ స్థంబాన్ని ఢీ కొట్టింది. ఈప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతినింది.


## రైతుల పౌరుషానికి ప్రతీక ఎద్దుల పందేలు



**కోవెలకుంట్ల, మే 8, ప్రభాతవార్త :** రైతుల పౌరుషానికి ఎద్దుల పందేలు నిర్వహిస్తారని బిసి రామనాదరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారము జూనియర్ కాలేజి గ్రౌండులో ఎద్దుల పందేలు నిర్వహించారు. ఈ పోటీలను బిసి రామనాదరెడ్డి లాంచనంగా ప్రారంబించారు. ఈపోటీలకు రాష్ట్ర నలుమూల నుండి ఎడ్ల జతలు పాల్గొన్నాయి. ఈకార్యక్రమంలో బివిప్రసాదరెడ్డి కర్రిమద్దెల, మురేళీ, గువ్వల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు ఏమిటో తెలుసుకుని మాట్లాడాలి..

– దౌర్జన్యాలకు పాల్పడే నైజం మాది కాదు – టీడీపీ నాయకులు



**దేవనకొండ, మే 08, ప్రభాతవార్త;** ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఉపాధి హామీ కార్యాలయంలో జరిగిన వాస్తవాలు ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని దేవనకొండ మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, ఆలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు, టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ ఉచ్చీరప్ప తీవ్రంగా ఖండించారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాచాపురం ఫీల్డ్ అసిస్టెంట్ చిన్న గిడ్డయ్య పనిదినాలు తక్కువగా ఉన్నాయని, ఉపాధి అధికారులు ఆయన స్థానంలో కురువ గిడ్డయ్యకు లాగిన్ ఇవ్వడం జరిగిందన్నారు. లాగిన్ ఇచ్చిన మరుసటిరోజే ఆయన జాబ్‌కార్డు డిలీట్ చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై ఉపాధి కార్యాలయానికి వెళ్లి ఇన్‌చార్జి ఏపీఓ గంగన్నను ప్రశ్నించగా తమకు ఏమీ తెలియదని చెప్పడంతో జాబ్‌కార్డు ఎవరు తొలగించారో చెప్పాలని భీష్మించి కూర్చోవడం జరిగిందన్నారు. దీంతో ఏపీఓ కార్యాలయానికి తాళాలు అటెండర్‌తో వేయించడం జరిగిందని, అది తమపై ఎమ్మెల్యే బురద చల్లడం తగదన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. వాస్తవాలు ఏమిటో తెలుసుకోకుండా మాట్లాడడం ఎమ్మెల్యే స్థాయికి తగదన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో టీడీపీ పార్టీ ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులను అన్ని స్థానాల్లో గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు వెలమకూరు భాస్కర్, నాగరాజుగౌడ్, గిడ్డయ్యగౌడ్, టీడీపీ నాయకులు మల్లయ్య, కాకర్ల శాంతికుమార్, మల్లికార్జునగౌడ్, రమేష్ పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

– పీడీఎస్ఓ, డీఎస్ఎఫ్ నాయకుల డిమాండ్




**ఆదోనిలీగల్, మే 08, ప్రభావార్తః** ఆదోని పట్టణంలో నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎసో రాష్ట్రనాయకుడు తిరుమలేష్, డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అధికారులను డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ఉన్న కార్పొరేట్ భాష్యం పాఠశాలలో రెండు రోజుల క్రితం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు దినాల్లో టీచర్లతో పని చేయిస్తున్నారన్నారు. సెవలు దినాల్లో టీచర్లతో ఎలా పని చేయిస్తారని అడిగితే మా పాఠశల మా ఇష్టం అని, మేము నిర్వహిస్తాం...మీకెందుకు అని నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి భాష్యం పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలు, హరి, విక్రమ్, పీడీఎస్ఓ నాయకులు రఘు, అమరనాథ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సీడీ పై రైతన్నలకు వ్యవసాయా పనిముట్లు



**గోనెగండ్ల, మే 8, ప్రభాతవార్త :** సబ్సీడీ పై రైతన్నలకు వ్యవసాయపనిముట్లు ఇవ్వడానికి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఏడీఏ మహమ్మద్‌ఖాద్రీ,ఏవో హేమలత తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లు కావాల్సి న రైతులు ఈ నెల 19వ తేదిలోపు రైతు సేవా కేంద్రంలో ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 20నుంచి 22 వ తేది వరకు రైతులు పనిముట్ల మార్పులు చేర్చులు, 23 నుంచి 25 వరుకు లాటరీద్వార ధరఖాస్తు దారులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎంపిక జరుగుతుందన్నారు. మే 26 నుంచి జూన్ 26వ తేది వరకు రైతులకు నాన్ సబ్సీడీ పోర్టన్ కట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మే 26 నుంచి జూన్ 6లోపు రైతులకు యంత్రపరికరాలు అందజేస్తారన్నారు. సన్నకారు ఎస్సీ మరియూ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సీడీ, జనరల్ కేటగిరి రైతులకు 40 శాతం సబ్సీడీ ద్వార పనిముట్ల అందజేస్తామన్నారు. ట్రాక్టర్ పరికరాలు, విత్తడం, నాటడం, మరియూ తవ్వేయంత్రాలు, స్ప్రేయర్లు, మినిట్రాక్టర్ (40 హెచ్‌పీలోపు) పవర్‌టిల్లర్లు, హార్వేసింగ్ నూర్పిడియంత్రాలు, రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున రైతులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇలా ప్రయాణిస్తే జరగవా ప్రమాదాలు




రద్దీ కారణంగా పుట్ బోర్డు పై నిలబడి ప్రయాణిస్తున్న ప్రయాణికులు

**గోనెగండ్ల, మే 8, ప్రభాతవార్త :** పెళ్లిళ్ల మాసం కావడం, అందులోను వేసవి సెలవులు, దీనికి తోడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం దీంతో ప్రయాణాల జోరు పెరింది. ప్రయాణీకులు సంఖ్య పెరిగినప్పటికి అధికారులు మాత్రం బస్సులు సంఖ్యను పెంచలేదు. ఈ కారణంగా వచ్చిన బస్సులోనే ప్రయాణం చేయాలి. కావున ప్రయాణికులు కూర్చొవడానికి సీట్లు అటువుంచి నిలబడడానికి చోటు ఉంటే చాలు అన్నట్లు తయారైంది. శుక్రవారం గోనెగండ్లలో ఏకంగా ప్రయాణికులు పుట్‌బోర్డు పై నిలబడి పల్లెవెలుగు బస్సులో కర్నూలుకు ప్రయాణం చేస్తున్నారు. ఏమాత్రం అదుపు తప్పితే ప్రాణాలకు ప్రమాదమే. అయితే ప్రయాణికులకు సరిపడ బస్సులను మాత్రమే ఆర్‌టీసీ సంస్థ పెంచక పోవడంతో ఉన్న బస్సులలోనే ఇబ్బంది పడుతు ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ప్రతి దినం కర్నూలు, కోడుమూరు, గోనెగండ్ల, ఎమ్మిగనూరు, ఆదోని రూట్ రద్దీగా ఉంటుంది. దీనికి తోడు పెళ్లిళ్ల ఎక్కువగా ఉంటే మాత్రం బస్సులు రద్దీ ఇంతా అంతాకాదు. కావున ఆర్‌టీసీ అధికారులు ప్రయాణికుల సౌకర్యం కోసం రద్దీని బట్టి బస్సులను పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామ నడిబొడ్డునే పారిశుద్ధ్య లోపం



**రుద్రవరం, మే 8, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో నడి గ్రామంలోనే తాండవం ఆడుతున్న చెత్తా చేదారం, లోపించిన పారిశుద్ధ్యం. గ్రామంలో నిత్యం జనరద్దీ గల బస్టాండ్ అవరణలో ప్రయాణికులు, ప్రజలు పారిశుద్ధ్య లోపంతో చెత్తా చేదారం కుప్పలు కుప్పలుగా తాండవం ఆడుతుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర, స్వచ్చాంధ్ర అనే పథకాలు చేపట్టి గ్రామాల్లోని ప్రజలు రోగాలబారీన పడకుండా ఎప్పటికప్పుడు వీధులను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచమని చెబుతుంటే ఇక్కడ మాత్రం గ్రామ నడిబొడ్డునే చెత్త చేదారం కుప్పలుగా ఉండడంతో ప్రజలు రోగాల భారీనపడతామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ చెత్తా చెదారాన్ని తొలగించి మమ్ములను, మా పిల్లలను రోగాల భారీన పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## వేసవి శిక్షణలో రక్తహీనతపై అవగాహన..



**కోసిగి, మే 8, ప్రభాతవార్త :** వేసవి సెలవులు శిక్షణలో భాగంగా కోసిగిలోని 6వ వార్డు అంబేద్కర్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలికల్లో రక్తహీనతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కాత్యాయిని ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి హేమలతరెడ్డి బాలికల్లో రక్తహీనతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసారు. అనంతరం సూపర్‌వైజర్ కాత్యాయిని మాట్లాడుతూ ఆత్మ విశ్వాసాన్ని పెంచే స్వీయ అవగాహనను తెలుసుకోవాలన్నారు. అంతేకాక లైంగిక విద్య, ఆరోగ్యం, చట్టాలపై అవగాహన ఆర్థిక నిర్వహణ, శారీరక వ్యాయామం, విద్య కెరీర్ గురించి తెలుసుకుని మసులుకోవాలన్నారు. స్మార్ట్ ఫోన్‌ల వాడకం వల్ల వచ్చే నష్టాలు, పొగాకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేందుకు ఇంటో ్ల తండ్రులకు తెలియజేయాలన్నారు. అనంతరం రక్తహీనత వల్ల వచ్చే లోపాలను సరిచేసుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లూసమ్మ, శైలజ, నాగలక్ష్మి, వరలక్ష్మి, జ్యోతి, నాగవేణి, భీమలింగమ్మ, లత, వెంకటమ్మ, దేవీ తదితరులు పాల్గొనా న్నరు.

## ప్రశాంతంగా వేలం పాటలు



**రుద్రవరం, మే 8, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో శ్రీచెన్నకేశవ శ్రీఈశ్వరస్వామి దేవస్థాన భూములకు శుక్రవారం ప్రశాంతంగా వేలం పాటలు అధికారులు నిర్వహించారు. ఈవేలం పాటలు దేవాలయ ఇన్‌స్పెక్టర్ కార్తీక్ పర్యవేక్షణలో ఈవో సాయి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఈవో సాయిజయ చంద్రారెడ్డి మాట్లడుతూ మండలంలోని ఆలమూరులో శ్రీచెన్నకేశవ ఈశ్వరస్వామి దేవస్థానాలకు సంబంధించి దాదాపు 48 ఎకరాల పొలాలను రూ.10,79,000లకు 2026-27 సంవత ్సరానికి కౌలు వేలం పాటలు నిర్వహించడం జరిగిందన్నారు. గత సంవత ్సరం కంటే ఈసంవత ్సరం రూ.1.86,000 వేలం తగ్గిందన్నారు. ఈవేలం పాటల్లో ఆలయ సిబ్బంది, గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## జనగణనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

– తహాశీల్దార్ నాగవీణ



**రుద్రవరం, మే 8, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ప్రతిగ్రామంలోని ప్రజలు ప్రతిఒక్కరు జనగణనకు సహకరించాలని తహాశీల్దార్ నాగవీణ కోరారు. ఈసందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఇప్పటివరకు 1068 ఇళ్లకు జనగణన సర్వే చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో 14 మంది సూపర్‌వైజర్లు, 87 మంది ఎన్యుమరేటర్లు సిబ్బంది జనగణన సర్వేను చేస్తున్నారన్నారు. ప్రజలు అధికారులకు సహకరించి తమపూర్తి సమాచారాన్ని తెలపాలన్నారు. మీపూర్తి సమాచారం తెలపడం ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆమె అన్నారు. పూర్తిసమాచారం తెలపడం ద్వారా జనగణన సర్వే త్వరితగతిన పూర్తిచేయగలమన్నారు.

## పల్లొలి శేఖర్‌బాబుకు ఘనసన్మానం



**కొలిమిగుండ్ల, మే 8, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత ్సవాల సందర్భంగా కళా ప్రవంతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సాయి సదన్ అడిటోరియంలో చారిత్ర నాటకాలు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నాటకాలు, భవానీ శ్రీను, మాయల మరాఠి, మాయసభ దుర్యోదుని ఏకపాత్రబినయం పోటీలు సమర్థవంతంగా నిర్వహించినందుకు రాష్ట్ర భూగర్భగణుల శాఖ రిటైర్డు డైరెక్టర్ విడి రాజగోపాల్ ఆధ్వర్యంలో పల్లొలి శేఖర్‌బాబును శాలువ కప్పితో మెమోంటోతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పేరం పైపురెడ్డి, వైవిఎస్ నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, రిటైర్డు ఫారెస్టు అఫీసర్ కృష్ణారెడ్డి తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

04 page 9_04 page 9.qxd 08-05-2026 PM 10:27 Page 1



# ప్రభుత్వ సేవలను చివరి మైలు వరకు చేరవేస్తున్నాం

: సర్వీసు రిక్వెస్ట్‌ల సంఖ్య గణనీయంగా పెరిగింది.
: నంద్యాలకు కీలక పోస్టులభర్తీ కోరిన కలెక్టరు
నంద్యాల మే 8,ప్రభాతవార్తప్రతినిధి :

oప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తే చివరి మైలు వరకు సమర్దవంతముగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు .జిల్లా కలెక్టరు రాజకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు కు నివేదించారు. శుక్రవారము రాష్ట్ర ముఖ్యమంత్రి అద్యక్షతన నిర్వహించిన 7వ జిల్లా కలెక్టర్ల సమావేశములో కలెక్టరు జిల్లాఓ అమలవుతన్న పలు కార్యక్రమాల పురోగతిని వివరించారు. ప్రస్తుతము స్వర్ణ గ్రామం స్వర్ణవార్డుకార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న అన్‌లైన్ వినయోగిస్తున్నారని కలెక్టరు తెలిపారు. మనమిత్ర ద్వారా అందిస్తున్న సేవలపైగ్రమ స్థాయా లో ప్రజలకు అవగామణ కల్పించేందుకు అదికారులు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల చిన్న చిన్న పనుల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి న అవసరము తగ్గి గ్రామ స్థాయిలోనే సేవలు పొందుతున్నారని వివరించారు. సేవలనవినియోగం పెంచడముతో సర్వీసు రిక్వెస్ట్‌ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు.ఈ సందర్భముగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం కార్యాలయాలను అదునీక సౌకర్యాలతో క్రమబద్దతతో మరియు పరిశుబ్రతతో నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. పాత విదానాలకు బదులుగా సాంకేతికత అదారిత పరిపాలనను మరింతబలోపేతము చేయాలన్నారు. నంద్యాల కర్నూలు జిల్లాల్లో ఐఅర్‌యూపి ప్రాజెక్టులు అమలులో ఉన్నప్పటికి నుడ్యాప్ పిడి పోస్టులే లేకపోవడము వల్ల భూముల అప్పగింత ప్రక్రియలతో ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని కలెక్టరు రాజకుమారి సియం దృష్టితీసుకువచ్చారు. ప్రస్తుతం ఈ ప్రక్రియి కోసం అనంతపురము పిడి కార్యాలయంపై అదారపడాల్సి న వస్తోందన్నారు. అదేవిదమగూ పర్యాటక ప్రాదన్యాత కలిగిన నంద్యాల జిల్లాలో డిస్ట్రిక్‌టూరిజయం అఫీసరు పోస్టు లేక పోవడముతో వల్ల పరిపాలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. కొత్త జిల్లాలో కీలక పోస్టుల భర్తీకి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి ఇవి అత్యంత కీలకమైన పోస్టులన అంగీకరిస్తూ అర్ధిక అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు చేపడతాయని హామీ ఇచ్చారు.బనగానపల్లెలోగృహ నిర్మాణాలకు సంబందించిన లేఔట్ రిజిస్టేషన్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని ఇందకు సిసిఎల్‌ఏ అనుమతులు అవసరమని కలెక్టరు వివరించారు. అలాగే హౌసింగ్



ఫర్ అల్ పోర్టల్‌లో పాత లబ్దిదారుల వివరాలు కొనసాగుతుండటముతో కొత్త దరఖాస్తుల సమయంలో సాంకేతిక సమస్యలు ఎదురు అవుతున్నాయని తెలిపారు. గతంలో కేటాయించిన కొన్ని ఇళ్ల స్థలాలకు సంబందించి కోర్టు కేసులు పెండింగులో ఉండటముతో పట్టాల పంపినీ అలశ్యము అవుతుందని పేర్కొన్నారు.అదేవిదముగా 2014=2019 మ్దయ మంజూరైన ఎన్టిఅర్ హౌసింగ్ పథధకానికి సంబందించిన బిల్లులు కూడా పెద్ద ఎత్తున పెండింగులో ఉన్నాయని సియం దృష్టికి కలెక్టరు తీసుకుని వెళ్లారు ఈసమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి గృహ నిర్మాణాలకు సంబందించిన ప్రస్తు పరిస్థితులుఅవసరాలు మరియు సమస్యలను సమగ్రంగా వివరించి సిసిఎల్‌ఏకు ఈ ఫైల్ పంపించాలని అదికారులను అదేశించారు. ఫైల్ అందించి వెంటనే తగిన అదేశాలు జారీ చేసి సమస్యల పరిస్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రైవేటుకు ధీటుగా.. ప్రభుత్వ పాఠశాలలు

- పిల్లల ఉజ్వల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల్లోనే
- రా..బడి పిలుస్తుంది.. నినాదంతో డీఈవో పర్యాటన



కోసిగి, మే 8, ప్రభాతవార్త :
పిల్లల ఉజ్వల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల ద్వారానే నెరవేరుతుందని, ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, అందుకే రా..బడి పిలుస్తోందని జిల్లా విద్యాధికారి సుధాకర్, ఎపిసీ లోక్‌నాథ్, ఎంఎవో ధన్‌రాజ్‌లు నినాదించారు..శుక్రవారం కోసిగిలో బడి పిలుసు _ంది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. విద్యార్థులతో, ఉపాధ్యాయులు,హెచ్ఎంలు, విద్యాశాఖ అధికారులతో కలసి ముందుగా గ్రామంలో ర్యాలీని నిర్వహించారు.. ఈ సందర్భంగా జరిగినఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉత్తమ బోధన, క్రమశిక్షణ, అర్హులైన ఉపాధ్యాయులు ప్రభుత ్వ పాఠశాలల్లో ఉంటారన్నారు.. వారి మార్గ దర్శకత్వంలో ఎందరో విద్యార్థులు ఉన ్నత శిఖరాలు అధిరోహించినట్లు వెల్లడించారు.. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి విద్యతో పాటు సమాజంపై అవగాహన కల్పించడం జరుగుతుందనా ్నరు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొనన్నా ్నరు.. కావున పిల్లలను ప్రభుత్వపాఠశాలలో ్లనే చేర్పించాలి కోరారు..ఇక బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో్లనే చేర్పించేలా కృషి చేయాలనా ్నరు.. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉంటున్న 5 సంవత్సరాలు పైబడి వయసు ఉన్న పిల్లలను ఒకటవ తరగతిలో చేర్చుకోవాలని హెచ్ఎంలకు తెలియజేసారు.. అంతేకాక ప్రభుత్వ బడులలో సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యార్థి కిట్లు ద్వారా ఉచిత పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను,డిక్షనరీలు, మూడు జతల బట్టలు, ఇతర బూట్లులను విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు..
ఇక డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పౌష్టికాహార ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఈ అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు బాలయ్య, శ్రీనివాసులు, హెచ్ఎంలు పరిమళదేవి, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా యువకుడు మృతి

నందవరం, మే 8, ప్రభాతవార్తః




కుటుంబ పోషణకు కూలి ట్రాక్టర్ డ్రైవర్‌గా వెళ్లితే మురుసు ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతిచెందినట్లు స్థానిక ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు. నందవరం గ్రామానికి చెందిన శివాలయం పరిధిలోని తెలుగు వీరేష్ (22) కుటుంబ పోషణకై అను నిత్యం ట్రాక్టర్ డ్రైవర్‌గా కూలి చేసుకొని బ్రతికేవాడు. తండ్రి మరణాంతరం కుటుంబంలో తల్లి, అక్కతో పాటు ఈయన జీవనం సాగించేవారు. గురువారం రాత్రి సమయంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా మురుసు తోలుతూ తెల్లవారుజామున పులిచింత రోడ్డులో మూడు గంటల సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కల్వర్టును ఢీకొట్టింది. తోటి డ్రైవర్లు చూసి వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్లాలని వైద్యులు తెలిపారు. కర్నూలు వెళ్తున్న సమయంలోనే మార్గమధ్యలో వీరేష్ తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు తల్లి సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిమిత్తం ఎస్ఐ కేసు నమోదుచేస్తున్నట్లు తెలిపారు.

# స్వచ్ఛత నినాదాలే గానీ.. కనిపించని పరిశుభ్రత



కౌతాళం, మే 8, ప్రభాత వార్త:



కౌతాళం మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం రెండు వైపులా డ్రైనేజీలు మూసుకుపోవడంతో పాటు చెత్త కుప్పలు పేరుకు పోవడంతో భక్తులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు దుర్వాసన, మురికి నీటి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే రెడ్డీస్ కాలనీలో డ్రైనేజీలు బ్లాక్ అయిపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి చేరి కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు అధికారులు"స్వచ్ఛ పథం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నా, కౌతాళం పట్టణంలో మాత్రం చెత్త కుప్పలు, మురుగు నీరు పేరుకుపోయి పరిశుభ్రతకు దూరంగా కనిపిస్తోంది. ఇదే కాకుండా మండలంలోని పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలకు దీపాలు లేక రాత్రి వేళల్లో కాలనీవాసులు అంధకారంలోనే సంచరించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు రాత్రివేళ బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది తక్షణమే డ్రైనేజీలను శుభ్రపరచడంతో పాటు వీధిదీపాల సమస్యను పరిష్కరించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# రైతు బజార్లలో దళారులపై కఠిన చర్యలు

: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీసుల హెచ్చరిక
కర్నూలు అర్బన్ మే 8 ప్రభాతవార్త :

సి. క్యాంపు రైతు బజార్లలో రైతులు మరియు పొదుపు మహిళలు మాత్రమే వ్యాపారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ. సిరి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. త్రీ టౌన్ సీఐ శేషయ్య సహకారంతో ఎస్ఐ నరసింహ, త్రీ టౌన్ పోలీసు సిబ్బంది, ఎస్టేట్ ఆఫీసర్ కళ్యాణి హార్టికల్చర్ శివకుమార్ మరియు రైతు బజార్ సిబ్బంది కలిసి రైతు బజారును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు బజార్లలో దళారులను బయటకు పంపించారు. బలవంతంగా రైతు బజార్లోకి వచ్చి వ్యాపారం నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతుల పేరుతో దౌర్జన్యంగా కూర్చునే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే నిర్ణయించిన ధరలకు మాత్రమే కూరగాయలు అమ్మకాలు జరపాలని, తూకాల్లో లేదా రేట్లలో తేడాలు ఉన్నట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు 10 రోజుల పాటు సస్పెండ్ చేస్తామని అధికారులు తెలిపారు. రైతు బజార్లు పూర్తిగా రైతుల కోసం ఏర్పాటు చేసినవని, రైతులు మరియు పొదుపు మహిళలకే ప్రాధాన్యం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.



# దశాబ్దాల క్రమబద్ధీకరణ సమస్యకు క్షణాల్లో పరిష్కారం

- ఎల్ఆర్ఎస్ మేళా మరో రెండు రోజులు
కర్నూలు మున్సిపల్, మే 8,
ప్రభాతవార్తః

నగరంలో సొంతిల్లు కట్టుకోవాలనే ఆశతో, తక్కువ ధరకు లభిస్తుందనే నమ్మకంతో అనధికార లేఅవుట్‌లలో ప్లాట్లు కొనుగోలుచేసి మోసపోయిన ఎంతో మంది ప్రజలకు ఇప్పుడు ఊరట లభిస్తోంది. రియల్టర్ల మాటలు నమ్మి దశాబ్దాలుగా మౌలిక సదుపాయాలు లేక బ్యాంకు రుణాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఇప్పుడు ఎల్ఆర్ఎస్ మేళాలో క్షణాల్లో క్రమబద్దీకరణ పత్రాలు పొందుతున్నారు. ఎల్ఆర్ఎస్ మేళాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటవల ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిన విషయం తెలిసిందే. 800కు పైగా ధరఖాస్తులు షార్ట్‌ఫాల్ ఫీ ఇంటిమేషన్ తదితర సమస్యల కారణంగా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో నగరపాలక సంస్థ



కమిషనర్ చల్లా ఓబులేసు ప్రత్యేక చొరవతీసుకొని పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు సిబ్బంది, ప్లానింగ్ కార్యదర్శులు ఎల్‌టిపిలతో కలిసి స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలో నగర సమావేశ భవనంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి ఎల్ఆర్ఎస్ మేళాకు శ్రీకారం చుట్టారు. తొలుత గురు, శుక్రవారాల్లో నిర్వహించగా విశేష స్పందన దృష్ట్యా మరో రెండు రోజులు పాటు మేళాను పొడిగిస్తు అదేశాలు జారీచేశారు. ఎల్ఆర్ఎస్ పథకానికి ధరఖాస్తు చేసుకొని ఫీ ఇంటిమేషన్ వచ్చిన వారు అలగే షార్ట్‌ఫాల్‌కు సంబంధించిన అవసరమైన పత్రాలు సమర్పించని వెంచర్లపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. తాను ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకొని ఆరు నెలలు దాటిందన్నారు. అధికారులు ఎల్‌టిపిల మధ్య సమన్వయం లేకపోవడంతో తమకు తెలియకే నెలల తరబడి కాలయాపన జరిగిందని ఎల్ఆర్ఎస్ మేళా వల్ల ఒకరోజులోనే తమ సమస్య పరిష్కారమైందని వెంచర్ల కే సత్యనారాయణ, ఏ సాయినాధ్‌లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# మహిళల భద్రతే లక్ష్యంగా పోలీసుల సేవలు



: ప్రజలు కొత్త చట్టాలపై అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలి
: ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి
ఆత్మకూరు మే 8 ప్రభాతవార్త :

మహిళలు చిన్నారుల భద్రత శక్తి యాప్ ప్రయోజనాలపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి ఎస్సై వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీస్ ఆత్మకూరు డీఎస్పీ ఆర్. రామాంజి నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని వడ్ల రామాపురం గ్రామం లో మహిళల భద్రత, శక్తి యాప్ ,సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, కొత్త చట్టాలు మొదలగు వాటిపై ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళలతో గ్రామ ప్రజలతో అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, చిన్నారుల రక్షణ కొరకు శక్తి యాప్ ను రూపొందించడం జరిగిందని కావున మహిళలు వారి యొక్క సెల్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆపద సమయంలో పోలీసులు మీ చెంత ఉన్నట్లేనని తెలియజేస్తూ శక్తి యాప్ ప్రయోజనాలను సద్వినియం చేసుకోవాలని తెలిపారు అంతేకాక జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా శక్తి టీం బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాలు ముఖ్యమైన కూడలలో షాపింగ్ కాంప్లెక్స్ లలో నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రదేశాలలో సంచరిస్తూ మహిళల రక్షణ కొరకు గస్తీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు సైబర్ క్రైమ్ నేరాలు తీసుకోవలసిన జాగ్రత్తలు పోక్సో కేసులు, మహిళలపై చిన్న పిల్లలపై నేరాలు కొత్త చట్టాలపై అవగాహన కల్పించడం లో ప్రజలు ముందుండాలని సూచించారు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ హెల్ప్లైన్ డైల్ 100, 112, 1930,1972, నంబర్ల గురించి కూడా తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించే విధంగా ముందుండాలని వివరించారు ఎవరైనా మీ చుట్టుపక్కల ప్రదేశాలలో అనుమానాస్పదంగా సంచరించిన లేదా ఏదైనా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న అట్టి వారి వివరాలు ప్రతి పౌరుడు మీ బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రశాంతమైన వాతావరణంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఉండాలని చెప్పారు ఏదైనా సమస్య ఆత్మకంగా ఉన్న పలు విషయాలను వెంటనే గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకొని వస్తే ఆ సమస్యల్ని వెంటనే పరిష్కరించే విధంగా పోలీస్ సేవలు అందిస్తామని సూచించారు చిన్న చిన్న విషయాలకు ఘర్షణ వాతావరణం నెలకొంటే అట్టివారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మహిళల రక్షణకు "శక్తి" యాప్ రక్షణ కవచం-రూరల్ సిఐ సుబ్రమణ్యం

జూపాడుబంగ్లా, మే 8, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కోసం శక్తి యాప్‌ను రూపొందించిందని, ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేదింపులు, అత్యాచారాలు ఇతర హింసాత్మక ఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు. జూపాడుబంగ్లాలోని వైఎస్ పంక్షన్ హాల్‌లో ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, శకి ్త యాప్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ, గ ృహిణిలు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీసుస్టేషన్‌కు డయల్ 112 నెంబర్‌కు చేరుతుందన్నారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకుని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మొబైల్‌లో ఉన్న ప్లేస్టోర్ ద్వారా శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. శక్తి యాప్‌లో మీ వ్యక్తిగత వివరాలు నమోదు చేసుకోవాల



న్నారు. దీంతో పాటు ఓటిపితో ఫోన్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే యాప్ ఓపెన్ చేసి ఎస్ఓఎస్ బటన్‌ను నొక్కితే మీయొక్క లోకేషన్‌ను గుర్తించి పోలీసులు వెంటనే స్పందిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ మహిళలు,బాలికలు, విద్యార్థినిలు, ఉద్యోగినులు, గ ృహిణులు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు శక్తియాప్ ద్వారా మరింత భద్రంగా ఉండగలరన్నారు. గ ృహ హింస, కుటుంబ తగాదాలు, మద్యం మత్తులో భర్త వేదింపులు తదితర నేరాలపై ఫ్యామిలీ కౌన్సిలింగ్ తీసుకునేందుకు ఈ యాప్ ద్వారా కోరవచ్చాన్నారు. చిన్నారులు అద ృశ్యమైతే ఆచూకీ కనుగొనేందుకు ..వారి పేరు వయస్సు,చివరిసారిగా చూసిన లోకేషన్, పోటో తదితర వివరాలు అప్‌లోడ్ చేస్తే పోలీసులు స్పందించి చర్యలు తీసుకుంటారన్నారు. ఆపదలో ఉన్నపుడు అత్యవసర సమాచారాన్ని పంపేందుకు వీలుగా కుటుంబ సభ్యులు, బంధువులు, విత్రులవి ఐదుగురి ఫోన్ నంబర్లను ఈ యాప్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. ఎస్ఓఎస్ సందేశం పంపినా , సేఫ్ ట్రావెల్ ఆప్షన్ వినియోగించినా , పోలీసులతో పాటు ఈ ఐదు నంబర్లకూ మేసేజ్ వెళ్లుతుందన్నారు.మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుస్టేషన్‌కు వెళ్లాల్సి న అవసరం లేకుండానే ఈ యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చున్నారు. యాప్ ఓపెన్ చేసిన తరువాత 'గివ్ ఏ కంప్లైంట్ విభాగంలోకి' వెళ్లి జిల్లా, పోలీసు స్టేసన్ను ఎంపిక చేసుకోవాలన్నారు. ఏ అంశంపై ఫిర్యాదు చేస్తున్నారో పెర్కోని, మీ వివరాలను నమోదు చేయాలన్నారు. కాగితంపై రాసిన లేదా టైప్ చేసిన ఫిర్యాదు ప్రతిని అప్‌లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదును పరిశీలించి పోలీసులు మిమల్ని సంప్రదిస్తారన్నారు. వేదింపులు, గృహహింస, అత్యారం, లైంగిక దాడులు, ఈవ్ టీజింగ్,పరువు హత్య, యాసిడ్ దాడులు, బలవంతపు వివాహాలు, బాల్య విహాలు,అపహరణలు తదితర నేరాలపై ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మిద్దె నీలమ్మ, డిప్యూటీ తహశీల్దార్ నాగన్న, ఎపిఎం అంబమ్మ, సిపిఐ నాయకులు రమేష్, కాంగ్రెస్ నాయకురాలు షాజహాన్, అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో 29 బ్లాక్ స్పాట్‌లపై రోడ్డు భద్రత చర్యలు వేగవంతం

బనగానపల్లె, మే 8 ప్రభాత వార్త:

నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు గుర్తించిన 29 బ్లాక్ స్పాట్‌ల మెరుగుదల పనులను వేగవంతంగా అమలు చేయాలని జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా మరియు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ।శిలీ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు బనగానపల్లె, బేతంచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రమాదకర బ్లాక్ స్పాట్‌లను నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను సమీక్షించి తక్షణ అమలుకు సూచనలు అందించారు. బ్లాక్ స్పాట్‌ల పరిశీలన వివరాలు (నాలుగు దశల్లో): మొదటి దశ (29.04.2026): ఎన్ హెచ్44 పరిధిలోని 9 బ్లాక్ స్పాట్‌ల పరిశీల నరెండో దశ (02.05.2026): నంద్యాల పట్టణ పరిధిలోని 6



ప్రాంతాల తనిఖీ మూడో దశ (05.05.2026): డోన్ టౌన్ మరియు రూరల్ పరిధిలోని 7 బ్లాక్ స్పాట్‌ల పరిశీల ననాలుగో దశ (08.05.2026): బనగానపల్లె, బేతంచెర్ల పరిధిలోని దద్దనాల చెరువు, అవుకుమెట్ట, రాళ్ల కొత్తూరు, అయ్యలచెరువు, ఆర్ఎస్ రంగాపురం, చిన్న మల్కాపురం తదితర ప్రాంతాల పరిశీలనమెరుగుదల చర్యలు: గుర్తించిన బ్లాక్ స్పాట్‌లలో ప్రమాదాల నివారణ కోసం పలు చర్యలు చేపట్టనున్నారు. స్పీడ్ బ్రేకర్లు, స్పష్టమైన సైన్ బోర్డులు, ప్రమాద సూచికలు ప్రమాదకర మలుపులు, జంక్షన్ల వద్ద ఇల్యూమినేషన్ లైటింగ్ రోడ్డు గ్రేడియంట్ సవరణ పనులు ఈ చర్యల ద్వారా నంద్యాల జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

**పాల్గొన్న అధికారులు:** జీవీ నాగరాజు (డిపో మేనేజర్, బనగానపల్లె), ఎ. చాన్ బాషా (ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్), వెంకటేశ్వరరావు (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బేతంచెర్ల), సుమన్ (డిప్యూటీ ఇంజనీర్), క్రాంతి కుమార్ (ఎం వి ఐ డోన్), మధు (ఏ ఈ ఈ బేతంచెర్ల), మునిస్వామి (ఏ ఈ ఈ నేషనల్ హైవే), భాస్కర్ రెడ్డి (ఈ ఈ నేషనల్ హైవే, కర్నూల్) తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు సమన్వయ కమిటి సభ్యులుగా మంత్రి ఫరూక్

నంద్యాల,మే ,ప్రభాతవార్త
ప్రతినిధి:



ఈ నెల 27,28 ,29తేదిలో నెల్లూరు జరుగ నున్న మహానాడు సభకు కన్వినరుగా మంత్రి నారాలోకేష్ ఎంపిక కాగా.. కమిటి సభ్యులు రాష్ట్ర న్యాయ ముస్లింమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌ను నియమించారు. ఈఏర్పాట్లకోసం మంత్రి ఫరూక్ నెల్లూరు బలుదేరి వెళ్లారు.

# అమీలియో హాస్పిటల్స్‌లో అరుదైన శస్త్రచికిత్స



కర్నూలు హాస్పిటల్ మే 8 ప్రభాతవార్త :
చెప్పనా మృత్యువు అంచున ఉన్న యువకుడికి పునర్జ న్మఅమీలియో హాస్పిటల్స్ వైద్య బృందం అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్స ను విజయవంతంగా నిర్వహించి ఓ యువకుడి ప్రాణాలను కాపాడింది. గొంతులో కత్తి దిగిన తీవ్ర పరిస్థితిలో ఆసుపత్రికి చేరుకున్న అశోక్ (29) అనే యువకుడికి వైద్యులు సకాలంలో చికిత్స అందించి ప్రమాదం నుంచి బయటపడేలా చేశారు. మే 5 అర్ధరాత్రి సమయంలో తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తీసుకురాబడ్డ రోగికి శ్వాస తీసుకోవడం, రక్తప్రసరణ కొనసాగడం కూడా కష్టంగా మారినట్లు వైద్యులు తెలిపారు. పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో వెంటనే శస్త్రచికిత్స కు సిద్ధమయ్యారు. సి టి వి ఎస్ సర్జన్ డాక్టర్ బావాజీ కొండూరి మరియు ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ సమీర్ అహ్మద్ నేతృత్వంలోని బృందం సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి గొంతులోని కత్తిని సురక్షితంగా తొలగించారు. అనస్తీషియాలజిస్ట్ డాక్టర్ శిల్ప, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, నర్సింగ్ మరియు పారామెడికల్ సిబ్బంది సమష్టి కృషితో శస్త్రచికిత్స విజయవంతమై ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

# నంద్యాల పట్టణంలో ప్లాస్టిక్ నిషేదం



నంద్యాల, మున్సుపాల్టి,మే 8,ప్రభాతవార్త :
నంద్యాల పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు తప్పవని మున్సుపల్ కమీషనరు బండి శేసన్న వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు. పట్టణంలోని బైరమల్ స్ట్రీట్ ,గాంది చౌక్ ,మార్కెట్ పలు ప్రాంతాల్లో శుక్రవారము అయన పర్యటించారు.అక్కడ హానీ కలిగించే ప్లాస్టిక కవర్లను గ్లాసులను స్వాదీనము చేసుకున్నారు. కొన్ని ఎంపికైన ప్లాస్టిక్ కవర్లు ప్రభుత్వం ద్వారా హెచ్చరించిన వాటి వాడకము ఇప్పటికి సమస్యగా మిగిలిపోయింది కావున ఇప్పటికి హోటల్స్ కిరానా అంగళ్లఉ టీకొట్టులోలమప్లాస్టిక్ వాడకము జరుగుతున్నాయని కావున అదికారులు ప్లాస్టిక్ కవర్లపై మరింత కఠినంగ వ్యవహరించాలని కోరారు.

# సహాయం చేయడం వల్ల వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది..

: డాక్టర్. శంకర్ శర్మ
కర్నూలు సీటీ, మే 8, ప్రభాతవార్త :

కర్నూలు సమీపంలోని దామోదరం సంజీవయ్య బాల సదనం కు డాక్టర్ శంకర్ శర్మ వాటర్ ట్యాంక్ విరాళంగా ఇచ్చారు. బాలసదనంలో నివాసం ఉంటున్న చిన్నారులకు తనవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లల భాధ్యతను ప్రభుత్వం తో పాటు సమాజంలో ఉండే విద్యావంతులు, ఉద్యోగులు సైతం సహాయం చేయాలని సూచించారు. మంచిగా చదువుకొని ఉన్నతస్థాయి లో ఉండాలని చిన్నారులకు తెలియజేశారు. చదువుతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం ఇచ్చి ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అధికారులకు వివరించారు. ఈకార్యక్రమంలో బాలసదనం ఇంచార్జ్ విజయ, యోగా శిక్షకురాలు శ్వేతా పాల్గొన్నారు.

